మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కక్షిదారుల న్యాయ వివాదాలను మధ్యవర్తిత్వంతోనే కేసులు పరిష్కారమవుతాయని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో మీడియేషన్ ఫర్ నేషన్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం న్యాయవాదులు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో జడ్జి మహమ్మద్ రహంతుల్లా పాల్గొన్నారు కార్యక్రమంలో సిఐ ఎం.మోహన్ కుమార్, ఎస్ఐలు జ్వాలా సాగర్(ముమ్మిడివరం), ఎంవివి రవీంద్ర బాబు(ఐ.పోలవరం), అవినాష్ (కాట్రేనికోన), బార్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న మెజిస్ట్రేట్

కలహాలకు ష్యూరిటీ
ఐక్యతకు నో గ్యారెంటీ...

- రాజోలు వైసిపిలో మిన్నంటిన విభేదాలు
- సెల్‌ఫోన్లు ఆఫ్ చేయించి సమావేశాలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

రాజోలు వైసిపిలో నాయకులు, కార్యకర్తల మధ్య విభేదాలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. ఐదేళ్ల కాలంలో ఐదు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ సమయంలో నిర్వహిస్తున్న సమావేశాల్లో విభేదాలు తరచూ బహిర్గతమవుతున్నాయి. తాజాగా బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేర అధిష్టానం కిందికి పిలుపునిచ్చింది. కూటమి హామీలు, సంక్షేమ పథకాల అమల్లో జరుగుతున్న జాప్యాన్ని ఎండగట్టేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా వైసిపిలో వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో వైసిపి నాయకుల మధ్య విభేదాలు బయటకు పొక్కకుండా పార్టీ పెద్దలు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

తాజాగా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం వి.వి.మెరక గ్రామంలో వైసిపి జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి సమక్షంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. వైసిపి కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి సైతం ఈ సమావేశానికి హాజరయ్యారు. మీడియా, సోషల్ మీడియా లైవ్, మొబైల్ వీడియోలపై పూర్తి ఆంక్షలు మధ్య ఈ సమావేశం జరిగింది. ఆర్భాటంగా మొదలు పెట్టి, ఆంక్షలతో పార్టీ సమావేశం ముగియడంతో ఏం జరిగిందోనని ఆసక్తి అటు వైసిపి కార్యకర్తల్లో, ప్రజల్లో నెలకొంది. కేవలం రెండు మూడు ఫోటోలు మాత్రమే రిలీజ్ చేసి సమావేశం జరిగిందనిపించారు. జగ్గిరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడిన వీడియోలు సైతం విడుదల చేయకపోవడంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

నియోజకవర్గంలో ప్రస్తుత వైసిపి ఇన్‌ఛార్జి గొల్లపల్లి సూర్యారావు పట్ల ఒక గ్రూపు వ్యతిరేకంగా ఉంది. ఆయన నాయకులు, కార్యకర్తలను సైతం చులకన భావంతో చూస్తారనే విమర్శలున్నాయి. సఖినేటిపల్లి మండల పార్టీ అధ్యక్షులు మినహా మూడు మండలాలైన మామిడికుదురు, రాజోలు, మలికిపురం మండల అధ్యక్షులతో పాటు ఇద్దరు జడ్‌పిటిసి సభ్యులు, పలువురు వైసిపి ప్రజానిధులుగా ఉన్న సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సోషల్ మీడియా సైతం ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సమావేశానికి గొల్లపల్లి సూర్యారావు అనుకూల నాయకులకు మాత్రమే సమాచారం అందింది. దీంతో ఇతర నాయకులు సమావేశాన్ని బాయ్ కాట్ చేసేందుకు నిర్ణయించుకున్నారు. విషయం తెలుసుకున్న గొల్లపల్లి అప్రమత్తమై మధ్యవర్తిత్వం మార్గాన్ని అనుసరించి కొందరిని సమావేశానికి రప్పించ గలిగారు. మూడు మండలాల నుంచి పార్టీ ఎంపిటిసిలు, సర్పంచులు చాలా మంది గైర్హాజరవ్వడం విభేదాలను బహిర్గతం చేసింది.

సమావేశానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి, కేంద్రకమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి ముందు బహిరంగంగానే గొల్లపల్లిపై విమర్శలు గుప్పించినట్టు తెలిసింది. ఒకరకంగా బాహాబాహికి సిద్ధపడ్డారని, జగ్గిరెడ్డి వారిని సముదాయించారని కొందరు ప్రజాప్రతినిధులు సమావేశం తరువాత తెలిపారు. ఐదేళ్ల వైసిపి కేంద్ర కార్యాలయం ప్రకటించిన పార్టీ పదవులపై సైతం జగ్గిరెడ్డికి స్థానిక నేతలు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

విమర్శలు, ప్రతి విమర్శలతో పార్టీ సమావేశం ముగియడంతో పార్టీ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి, అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి అసంతృప్తితో వెనుదిరిగినట్టు సమాచారం. రాజోలు వైసిపిలో చోటా మోటా నేతలతో సహా మెజారిటీ నాయకులు ఇన్‌ఛార్జి గొల్లపల్లితో విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. పార్టీ అధిష్టానం రాజోలుపై శ్రద్ధ చూపించకపోతే నేతలంతా భవిష్యత్తులో కలసి ఉంటారో లేదో గ్యారంటీ లేదని వైసిపి నాయకులు చెబుతున్నారు. పార్టీ పెట్టి 15 ఏళ్లలో మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయించి సమావేశం జరపడం ఇదే తొలిసారని రాజోలు నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు వాపోతున్నారు.

బాబు ష్యూరిటీ హామీలకు నో గ్యారెంటీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు (ఫైల్ ఫోటో)

హాస్టళ్ల అభివృద్ధికి చర్యలు

మంత్రి డోలా శ్రీ బాలఆంజనేయ స్వామి

ప్రజాశక్తి - అమలాపురం

వసతి గృహాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల వయో వృద్ధుల సంక్షేమ శాఖల జిఎస్‌డబ్ల్యూఎస్ వాలంటీర్ల మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల ఆంజనే య స్వామి అధికారులను ఆదేశించారు. బుధ వారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాలో సంక్షేమ వసతి గృహ పాఠశా లల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, టీచర్ల బోధనా తీరు విద్యార్థుల ప్రగతి తదితర అంశాలపై వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షించారు. తొలుతగా వసతి గృహాలలో ఖాళీలు సంఖ్య, అద్దె భవనాలు వార్డెన్ల ఖాళీలు అంశాలపై సమీక్షించి పొటెన్షియల్ మేరకు మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధి అంకితభావంతో విద్యార్థుల సంఖ్య పెంచ డానికి అర్హులైన ప్రతి విద్యార్థికి వసతి కల్పించేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాధికారత దిశగా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ సమన్వయంతో సంక్షేమ అధికారులు పనిచేయాల్సిన ఆవశ్యక తను మంత్రి చెబుతూ ప్రభుత్వ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముంద డుగు వేయాలని స్పష్టం చేశారు. 10 , ఇంటర్, డిగ్రీ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించా లని అదేవిధంగా అత్యధిక మార్కులు స్కోర్ చేసిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన పది ఎక్స లెన్సీ సెంటర్లలో జాయిన్ చేసి ఐఐటి వంటి ఉన్నత చదువులకు మార్గ నిర్దేశం చేయాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డోలా

వసతి గృహాల్లో విద్యార్థులకు ఉచిత వసతితో పాటు నాణ్యత తో కూడిన మూడు పూటలా మంచి రుచికర మైన, పోషకాలతో కూడిన భోజనం, కాస్మోటిక్ ఛార్జీలు, దుప్పట్లు, ప్లేట్లు, ట్రంకు పెట్టెలు, ఉచిత పుస్తకాలతో పాటు తల్లికి వందనం పథకం కూడా వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎంపీ గంటి హరీష్, స్థానిక ఎంఎల్ఎ ఎ. ఆనందరావు, డిఆర్ఓ రాజకుమారి సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొ న్నారు. మండల పరిధిలోని గోడి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర బాలికల పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో ఆత్మీయంగా మంత్రివ డాక్టర్ డోలా శ్రీ బాల ఆంజనేయ స్వామి మాట్లాడారు. బాలికల వసతి గృహం జ్ఞాన మందిరం వద్ద అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకు స్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఎ.ఆనందరావు, అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఆర్‌డిఓ కె.మాధవి, తహశీల్దార్ నరసింహారావు, నాయ కులు మెట్ల రమణబాబు తదితరులు పాల్గొన్నారు..

ముగిసిన కొబ్బరిచెట్ల వేలం

పంచాయతీకి రూ.6.80 లక్షలు ఆదాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఎర్ర పోతవరం గ్రామపంచాయతీ పరిధిలోగల కొబ్బరి చెట్లకు బుధవారం గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు కార్యదర్శి నరాల జయరాజు ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. రాళ్లగుంట నుండి ఎర్ర పోతవరం వరకు 14 కొబ్బరి చెట్లకు రూ. 3.11 లక్షలకు చంద్రమౌళ్ల రాంబాబు పాడుకున్నారు. అదేవిధంగా రెండవ బిట్ 61 కొబ్బరి చెట్లను కోలరాము రూ.1.86 లక్షలకు పాడుకున్నారు. చెరువుగట్టు చుట్టూ గల మొక్కలను దూడల మణికంఠ రూ.1.02 లక్షలకు, లంకపుంత కొబ్బరి చెట్లు వాసంశెట్టి రామయ్య రూ.33 వేలకు, మురుగు కాలువ గట్టున ఉన కొబ్బరి మొక్కలను చంద్రమల్ల దొరబాబు రూ.48,500లకు పాడుకున్నారు. మొత్తం రూ.6.80 లక్షల ఆదాయం పంచాయతీకి సమకూరినట్లు గ్రామ కార్యదర్శి వివరించారు. మూడేళ్లపాటు ఈ వేలంపాట అమలులో ఉంటుందని ఆయన వివరించారు.

బహిరంగ వేలం నిర్వహిస్తున్న కార్యదర్శి, సర్పంచ్

నిలిచిన ఎంపిపి ఎన్నిక

నేటికి వాయిదా పడిన ఎన్నిక

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు ఎంపిపి ఎన్నిక కోరం లేక నిలిచిపోయింది. రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఎంపిపి స్థానం ఖాళీ అయ్యింది. సాధారణంగా ఎంపిపి లేనియెడల ఆస్థానాన్ని వైస్ ఎంపిపితో భర్తీ చేస్తారు. కానీ ఇద్దరు వైస్ ఎంపిపిలు ఉన్నా ఆ ఇద్దరినీ కాదని బిసి సామాజిక వర్గానికి చెందిన పొన్నమండ ఎంపిటిసి సభ్యురాలు కడలి శ్రీదుర్గ ను ఎంపిపిగా రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి రెడ్డి సుబ్రమణ్యం, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి బుధవారం ఎంపిపి ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. అబ్జర్వర్‌గా డిఆర్ఓ రాజకుమారి, ప్రొసైడింగ్ అధికారికి జిల్లా పంచాయతీ అధికారి బొజ్జి రాజు వ్యవహరించారు. ఉదయం 11 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా కేవలం నలుగురు వైసిపి ఎంపిటిసి సభ్యులు, ఒక ఇండిపెండెంట్ ఎంపిటిసి మాత్రమే హాజరు అయ్యారు. కూటమికి చెందిన 13 మంది ఎంపిటిసి సభ్యులు గైర్హాజరు అయ్యారు. ఎన్నికల ప్రక్రియ కు అవసరమైన కోరం లేకపోవడంతో ఎన్నిక గురువారానికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి రాజకుమారి ప్రకటించారు.

పెదపళ్ల పిహెచ్‌సి వైద్యాధికారిగా భాగ్యశ్రీ

ప్రజాశక్తి - ఆలమూరు

పెదపళ్ల పిహెచ్‌సి ద్వితీయ వైద్యాధికారిగా కె.భాగ్యశ్రీ నియమితులయ్యారు. బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా లోని బుట్టాయగూడెం మండలంలోని పులిరామన్న గూడెం నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.


డాక్టర్ భాగ్యశ్రీ

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం మండలంలోని చింతలూరు, సూర్యారావు పేట గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అధికారంలోకి రాగానే ఒకేసారి పింఛను మొత్తాన్ని రూ.1000 పెంచిన అంశాన్ని ప్రజలకు వివరించారు. తల్లికి వందనం పథకంలో ఇంటిలో ఉన్న పిల్లలందరికీ నగదు జమ చేశామన్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు అవుతుందని తెలిపారు. ఆ తరువాత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్యానందరావు

కొబ్బరి దింపు కార్మికుల చర్చలు విఫలం

ప్రజాశక్తి - కాట్రేనికోన

పల్లంకుర్రు, కందికుప్ప, దొంతుకుర్రు పంచాయతీల పరిధిలో కొబ్బరి దింపు కార్మికులకు, కొబ్బరి రైతులకు మధ్య బుధవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి. కొబ్బరి దింపు కార్మికుల నూతన వేతన ఒప్పందం గడువు ముగిసి నాలుగు రోజులు కావడంతో కొబ్బరి రైతులు, కొబ్బరి దింపు కార్మికులు మధ్య కందికుప్ప రామాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. జులై 2న కొబ్బరి దింపు కార్మికులు కొబ్బరి రైతులకు నూతన రేట్లుపై డిమాండ్ నోటీస్ ఇచ్చారు. కాట్రేనికోన పంచాయతీలోనే గత సంవత్సరం నుండి అమలవుతున్న రేట్లు 100 కొబ్బరికాయలు దింపు తీసుటకు రూ.200 ఇస్తున్నారని ఆ విధంగానే ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. కొబ్బరి రైతులు రూ.1.75 పైసలు ఇస్తామని అంతకంటే ఇవ్వలేమని చెప్పడంతో కార్మికులు రూ.1.80 పైసలు ఇవ్వాలని కార్మికులు కోరారు. రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచమంటే కార్మికులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని సిఐటియూ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. కష్టపడే కార్మికులకు ఐదు పైసలు పెంచలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. ఈ చర్చల్లో మండల సిఐటియు కన్వీనర్ విత్తనాల రాంబాబు,కార్మిక సంఘం నాయకుడు సింహాద్రి, కొడమంచిలి శ్రీను, వాసంశెట్టి ఏడుకొండలు, వెంకన్న, కుడిపూడి తాతబాబు, రైతుల తరఫున యేడిద చక్రపాణిరావు , యేడిద సుబ్బా రావు, తెలుగుదేశం చంటి, ఆకాశం బాబు, సలాది బాబ్జి ,వరద సురేష్, నూకల బాబ్జి, యేడిద కన్నా, నూకల బెల్లంకొండ తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో కూటమి ప్రభుత్వం మోసం

ప్రజాశక్తి -మామిడికుదురు

ఎన్నికలలో బూటకపు హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నియోజకవర్గ పరిశీలకులు పెనుమత్స చిట్టి రాజు, పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు విమర్శించారు. పాశర్లపూడిలో మాజీ సర్పంచ్ ఎమ్.త్రిమూర్తులు స్వగృహం వద్ద బుధవారం మండల శాఖ అధ్యక్షుడు కొమ్మల రాము అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అర కొర సంక్షేమ పథకాలు వైసిపి పోరాటంతో అమలు కు నోచుకున్నాయని అన్నారు సమావేశంలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, మందపాటి కిరణ్ కుమార్, కుసుమ శ్రీధర్, నెల్లి దుర్గాప్రసాద్, చిట్టూరి రామకృష్ణ, తులా గోపాలకృష్ణ, తేతల మోహన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా దుర్గాలక్ష్మి

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం మారేడుబాక ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్ గా వల్లు దుర్గా లక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు బుధవారం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో బాధ్యతగా పని చేసి మంచిపేరు తీసుకురావాలని ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాలక్ష్మికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండపేట ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, టిడిపి నాయకులు పసలపూడి శ్రీను, రాయుడు గంగరాజు, సోడసాని మురళి, వాసంశెట్టి శ్రీనివాస్, వల్లు పాండురంగ పాల్గొన్నారు.


నియామక పత్రం అందిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

అశోక్ గజపతిరాజుకు పలువురి అభినందన

ప్రజాశక్తి - కొత్తపేట

మందేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మందపల్లిలోని మందేశ్వరస్వామి ఆలయ సహాయక కమిషనర్, కార్యనిర్వహణ అధికారి దారపురెడ్డి సురేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, రవి కిరణ్, ఆలయ సిబ్బంది బుధవారం విజయనగరం బంగ్లా వద్ద మందేశ్వర స్వామి దేవస్థానం తరపున నూతన వస్త్రాలతో, మెమెంటోలతో అశోక్ గజపతిరాజును సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 108 దేవాలయాలకు ధర్మకర్తగా వ్యవహరించి రాజకీయ, ధార్మిక రంగాల్లో విశేష సేవలు అశోక్ గజపతిరాజు అందించారని దేవస్థానం మాజీ ఛైర్మన్, మాజీ సర్పంచ్‌చింతం విజయ్ కృష్ణమోహన్, ఎంపిటిసి సభ్యుడు సిద్దంశెట్టి వీర వెంకటసత్యనారాయణ, జడ్‌పిటిసి మాజీ సభ్యులు ధర్నా రామకృష్ణ వర్షం వ్యక్తం చేశారు.

అశోక్ గజపతిరాజు అభినందనలు తెలుపుతున్న మందపల్లి ఇఒ తదితరులు

పిఎసిఎస్‌ల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ద్రాక్షారామం పిఎసిఎస్ నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ కార్యక్రమంలో మంత్రి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి పిఎసిఎస్ లు దోహదపడతాయన్నారు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నేరుగా సొమ్ము జమ చేస్తామని అన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాట్లాడుతూ పిఎసిఎస్‌ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ద్రాక్షారామం పిఎసిఎస్‌కు ఛైర్మన్‌గా ఎన్నికైన ముప్పనపల్లి గణేష్ ను, పర్సన్స్ అల్లం రామకృష్ణ, అల్లక మల్లికార్జునరావులను మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ అభినందనలు తెలియజేశారు. సహకార వ్యవస్థ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాయపు రెడ్డి రాజా, పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలియజేశారు.

ద్రాక్షారామం పాలక వర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి సుభాష్, ఎంపీ హరీష్

రైతులకు మేలు చేయడంలో పిఎసిఎస్‌లు కీలకం

ఆలమూరు: రైతులకు మేలు చేయడంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలది కీలక పాత్రని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరు వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా ఎంపికైన వంటిపల్లి వీర వెంకట సతీష్ కుమార్, సభ్యులు రామానుజుల సూర్యప్రకాష్, జి నాగ వెంకట్రావులు, పెదపళ్ళ వ్యవసాయ సహకార పరపతి సంఘంకు అధ్యక్షునిగా ఎంపికైన జాస్తి భాస్కరరావు, సభ్యులు మోటుపల్లి శ్రీనివాసరావు, కత్తుల రాజశేఖర్ లు ఎంఎల్‌ఎను బుధవారం వాడపాలెంలోని ఆయన కార్యాలయంలో కలుసుకొని కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు రామానుజల శేషగిరి రావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఈదల నల్లబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై ఆర్‌టిసి అధికారుల స్పందన

ప్రజాశక్తి - కాట్రేనికోన

స్థానిక గేట్ సెంటర్లో ఉన్న ఆర్‌టిసి బస్సు షెల్టర్ వద్ద ఆక్రమణలను తొలగించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలన్న ఫిర్యాదు పై అధికారులు స్పందించారు. ఇటీవల కాట్రేనికోనకు చెందిన ఎం. రవీంద్రనాథ్ బస్ షెల్టర్ వద్ద ఆక్రమణలు, అక్రమ వ్యాపారాలతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన జిల్లా ప్రజా రవాణా అధికారి, అమలాపురం డిపో మేనేజర్ బస్‌షెల్టర్‌ను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు. బస్సు షెల్టర్ కు నేమ్ బోర్డ్, బస్సులు రాకపోకల సమయాలు తెలిపే బోర్డు, హెచ్చరికల బోర్డులను ఆర్‌టిసి అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే షెల్టర్ లో వ్యాపారాలు చేస్తున్న లైసెన్సు దారులకు టెండర్ నియమ నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ షెల్టర్ ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బస్ షెల్టర్ సక్రమ నిర్వహణకు స్థానికులు సహకరించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి కోరారు. భవిష్యత్తులో షెల్టర్ ఎదుట, లోపల ఆక్రమించి అక్రమ వ్యాపారాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కూడా స్థానిక పోలీస్ ఎస్ఐ దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆర్‌టిసి అధికారులు లేఖలో తెలిపారు.అధికారులు బస్ షెల్టర్ లో సౌకర్యాలు కల్పించడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టైమింగ్స్ బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

కార్టూ'నిజం'



విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మహిళా చట్టాల పట్ల వారికి విద్యార్థి దశ నుంచి తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ సూచించారు. స్థానిక శ్రీసిద్ధార్థ హైస్కూల్లో బుధవారం 'మహిళలు సంరక్షణ' అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు వారు నిర్వహించారు. మీ బంగారు భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారన్నారు. వారి ఆశయాన్ని నిర్లక్ష్యం చేయకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు సూచించారు. మీరు స్కూలుకు వచ్చే దారిలో అనేకమంది మిమ్మల్ని పెడదారి పట్టించడానికి ప్రయత్నిస్తారని, అటువంటివారిని పట్టించుకోకుండా మీ లక్ష్యం వైపు పయనించాలని వారు కోరారు. ముందుగా ప్రతి ఒక్కరూ అమ్మని గౌరవించడం నేర్చుకోవాలన్నారు. అమ్మని గౌరవించిన ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని వారు తెలిపారు. స్కూల్ కి వచ్చే దారిలో మిమ్మల్ని ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారి సమాచారాన్ని పోలీసులకు అందజేస్తే మీ పేర్లను గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని వారు చెప్పారు. ఈ సమావేశంలో సిద్ధార్థ స్కూల్ అధినేత కె.ముల్లారావు, ప్రిన్సిపల్ గుణశేఖర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి మురళీమోహన్

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి- మామిడికుదురు

బాలబాలాజీ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు దాతలకు రూ.లక్ష విరాళం అందజేశారు. రాజమహేంద్రవరం రూరల్ వెంకటగిరికి చెందిన కొంపెల్ల అలివేలు, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి శాశ్వత నిత్యాన్నప్రసాద ట్రస్ట్‌కు బుధవారం రూ.1లక్ష విరాళంగా అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి చిత్రపటము, ప్రసాదం అందజేశారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న ఆలయ పర్యవేక్షకులు

పేరవరం లిఫ్ట్‌లో మొరాయించిన మోటర్లు

రెండు మోటార్లతోనే పంట పొలాలకు సాగునీరు అందిస్తున్న వైనం

రెండు పంపుల ద్వారానే లిఫ్ట్ చేస్తున్న సాగునీరు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రైతు అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాల మాటలు పేపర్లకే పరిమితం అవుతున్నాయి. దీంతో పూర్తి దశలో రైతులు సాగునీరు అందక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతు తలరాత మాత్రం మారడం లేదు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని ప్రజాప్రతినిధులు, నాయకులు చెప్పే మాటలు ఒకరికొకరికి పొంతన ఉండటం లేదు క్షేత్రస్థాయిలో వచ్చేసరికి ఇవేమీ కానరావు. వివరాల్లోకి వెళితే పేరవరం గ్రామ పరిధిలో గోదావరి మధ్య డెల్టా ప్రధాన కాలువ నుండి పంట పొలాలకు సాగునీరు అందించే పేరవరం ఎత్తిపోతల పథకం ద్వారా రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తున్నారు 5 మోటర్లు పని చేయవలసి ఉండగా మోటారు మొరాయించడంతో సాగునీటి ఆటకం కలుగుతుండటం దీంతో జల వనరుల శాఖ అధికారులు కాలువల క్లోజర్ సమయంలో రెండు మోటార్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రెండు పంట కాలువల 4,200 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఈ ఎత్తిపోతల పథకంలో 5 మోటర్లు ఉండగా మూడు 3 మోటార్ల ద్వారా సాగునీటిని లిఫ్ట్ చేసి పొలాలకు పంపిస్తారు. రెండు మోటార్లు రిలీఫ్ ఇస్తారు. ఇందులో మూడు మోటార్లు పూర్తిగా పనిచేయకపోవడంతో రెండు మోటార్ల ద్వారానే పంట పొలాలకు సాగునీటిని లిఫ్ట్ చేస్తున్నారు. రెండు మోటర్లు మొరాయిస్తే సాగునీరు అందే దేవుడెరుగు రైతులు ఆందోళన చెందుతున్నారు. మోటార్లను రిపేర్లు చేసేందుకు జలవనరుల శాఖ అధి కారులు రూ.16 లక్షలతో ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించారు. కానీ నేటికీ నిధులు మంజూరు కాలేదు. పేరవరం ఎత్తిపోతల పథకానికి మెయింటెనెన్స్ నిధులు కూడా రాకపోవడంతో జలవనం శాఖ అధికా రులు కనీస మరమ్మతులు చేయలేని పరిస్థితి. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు.

పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్లు మొరాయించిన మోటార్లు

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం

పేరవరం ఎత్తిపోతల పథకంలోని మోటార్లను మరమ్మతులు చేసేందుకు రూ.16 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నదా అధికారులకు నివేదించాం నిధులు మంజూరు కాగానే మోటార్లకు మరమ్మతు నిర్వహిస్తాం. రైతులకు సాగినట్లు ఇబ్బంది తలెత్తకుండా రెండు మోటార్లతో సాగునీటిని పంపిణీ చేస్తున్నాం. **– మాధవ్, ఎఇ జలవనరుల శాఖ**

నేరాలు ఘోరాలు

బైండోవర్ కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని పేరవరం పరిధిలోని ఏటిగట్టు సమీపంలో నిర్మిస్తున్న పిరమిడ్ కేంద్రం నిర్మాణ పనులు చేయిస్తున్న కమిటీ సభ్యుల రెండు వర్గాలుగా విడిపోయారు. ఈ రెండు వర్గాల తరచూ గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మా ఆధీనంలోని పనులు జరగాలంటూ ఒకరితోఒకరు గొడవలు పడి ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. దీనిపై ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు బుధవారం ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసి ఆర్‌డిఒ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

బైకు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మల్లేపల్లిలో బుధవారం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒక వృద్ధుడు మరణించాడు. ముందు వెళ్తున్న బైకును వెనుక వస్తున్న బైకు ఢీకొనడంతో ముందుకు బైకుపై కుర్చున్న బొర్రంపాలెం గ్రామానికి చెందిన సేలం రామకష్ణ (53) రోడ్డుపై పడిపోయారు. తలకి తీవ్రగాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్క్మి శివనాగు తెలిపారు.

వ్యభిచారం కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలం నీలపల్లి జగనన్న కాలనీలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు పట్టుబడినట్టు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక జాతీయ రహదారి గ్లోబల్ గోదావరి విశ్వవిద్యాలయం ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జిజియు విశ్వవిద్యాలయం బస్సు గైట్ ఇంజనీరింగ్ కళాశాలకు వెళుతుండగా రావులపాలెం మండలం ఈతకోట నుంచి సంఖవరం ఎరువుల లోడుతో వెలుతున్న ట్రాక్టర్‌కు ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ పెనుమత్స హరీష్ (32) క్రింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ వెనుక చక్రం అతనిపైకి ఎక్కింది. తీవ్రగాయాలు కావడంతో ఆటోపై చికిత్స కోసం తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడని ఎస్ఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్ల పంద్రిల్ల వీరనాగవల్లి, పంద్రిల్ల పద్మప్రియ మంగళవారం అదృశ్యం అయిన విషయం తెలిసిందే. అక్క ఆచూకీ కనుగొన్న పోలీసులు బుధవారం వైజాగ్ నుంచి కడియం తీసుకొచ్చారు. చెల్లి మహబూబ్ నగర్‌లో ఉన్నట్లు గుర్తించినా ఆమె ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది. ఇద్దరి అదృశ్యం వెనుక ఇన్‌స్టాగ్రామ్ వ్యవహారం ఉన్నట్టు తెలుస్తోంది.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె నాల్గవ రోజైన బుధవారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట శిబిరంలో కార్మికులు సమ్మెను కొనసాగించారు. ఈ దీక్ష శిబిరంలో ఎస్.అజయ్ కుమార్, ఎస్.అరుణ్ కుమార్, జి రమేష్, శ్రీనివాసరావు, వైవి.రమణ, ఎ.సత్తిబాబు, వై.ప్రసాద్, ఎస్.రామరాజు, జి .వెంకటేశ్వర రావు, కె .శివ, కె.గోవిందు, కె.శరత్ పలువురు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - మండపేట

పేద మెరిట్ విద్యార్థుల అభ్యున్నతికి రెడ్డి వెంకయ్య కమ్మ మహాజన సంఘం కృషి చేస్తుందని ఆ సంఘ అధ్యక్షులు రెడ్డి రాధాకృష్ణ అన్నారు. బుధవారం మండపేట కమ్మ మహాజన సంఘ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 10వ తరగతి పాసై ఇంటర్ లోకి వెళ్లే విద్యార్థులు, ఇంటర్ పాసై డిగ్రీ లోకి వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహకారం నిమిత్తం కమ్మ మహాజన సంఘానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండపేట కలువపువ్వు సెంటర్ లో కమ్మ మహాజన సంఘ కార్యాలయం, ఆలమూరు రోడ్డు లో విజ్ఞాన జూనియర్ కళాశాల, మారేడుబాక రోడ్డు లో ఎంపిఎస్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల వద్ద అప్లికేషన్‌లు లభిస్తాయని, అర్హులైన పేద, మెరిట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కమ్మ సంఘ కార్యాలయం లో సంఘ సభ్యులతో కలిసి అప్లికేషన్ పత్రాలను సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

స్థానిక ఏటిగట్టు పుష్కర ఘాటును ఆనుకుని ఉన్న చెత్త తొలగింపు పనులను గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు చేపట్టారు. ఈ పనుల నిర్వహణను బుధవారం ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఇఒపిఆర్‌డి ఆర్.మోహన్ పర్యవేక్షించారు, గ్రామ కార్యదర్శి కె. శివ చక్రవర్తి కి పారిశుధ్య పనులపై పలు సూచనలు చేశారు. ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఏరియాలోని ఏటిగట్టుపై చెత్తను జెసిబి మిషన్ ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించినట్లు, గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడు జీవన్ తల్లికి సేకరించిన నగదును అందజేస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

జీవన్ కుటుంబానికి రూ.4.5 లక్షల సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

గత నెల కోదాడ వద్ద జరిగిన కారు ప్రమాదంలో కానిస్టేబుల్ సుంకర బ్లెస్సన్ జీవన్ మృతి చెందారు. మండల కేంద్రంలోని మృతుని జీవన్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులకు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం ఆర్థిక చేయూత అందజేశారు. దీని నిమిత్తం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రోత్సాలంతో జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు సూచనలతో డిఎస్‌పి సుంకర మురళీమోహన్, సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ సహాయ సహకారాలతో మండల నాయకులు, ప్రజలు అందరి నుంచి సేకరించిన నగదు రూ.4.5లక్షలు మృతుడు జీవన్ తల్లికి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు. పోలీస్ వారి సేవలను గుర్తించి ప్రజలు, నాయకులు చేస్తున్న ఇటువంటి చేయూత కార్యక్రమాలు ముమ్మందు నిరాటంకంగా కొనసాగించాలని సాయం అందించిన ప్రతి ఒక్కరికీ ఎంఎల్ఎ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు రామానుజుల శేషగిరిరావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఈదల నల్ల బాబు, మాజీ సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎలఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం గుమ్మిలేరులో స్నేహ స్వచ్ఛంద సంస్థ, ఒఎన్‌జిసి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మహిళల స్వయం ఉపాధికి తోడ్పాటు అందించే కుట్టు మిషన్లను ఎంఎల్ఎ పంపిణీ చేశారు. మొత్తం 30 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఒఎన్‌జిసి అందిస్తున్న తోడ్పాటుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలకు ఉచితంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లను సైతం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.రాజు, సర్పంచ్ గుణ్ణం రాంబాబు, టిడిపి నాయకులు ఈదల సత్తిబాబు, గుణ్ణం వీర్రాజు, వంటిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పినపల్ల కళ్యాణ మండపానికి మహర్దశ

ప్రజాశక్తి - ఆలమూరు

అభివృద్ధికి నోచుకోని పినపల్ల కళ్యాణమండపం

పినపల్లలో శిథిలస్థితికి చేరుకోబోతున్న సంగిత లక్ష్మీకాంతం కళ్యాణ మండపానికి మహర్దశ పట్టనుంది. ఆ గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ ఇప్పటికే గ్రామంలో పలు అభివద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ పక్కన అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపం నిర్మాణాన్ని తన పదవికాలం ముగిసే నాటికి పూర్తి చేయాలని సంకల్పించారు. దీనిలో భాగంఆ జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను ఒప్పించి తన ఎంపి నిధుల నుంచి రూ. 30 లక్షలు మంజూరు చేయించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ నుంచి పరిపాలన ఆమోదాన్ని కూడా తీసుకున్నారు. అలాగే రాబోయే కాలంలో మరో రూ.20 లక్షలు మంజూరుకు ఎంపీ కృష్ణయ్య నుంచి హామీని పొందారు. ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాసు అందించిన ఎనలేని సహకారం వల్లే రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ సుభాష్ తెలిపారు. కల్యాణ మండప నిర్మాణానికి సహకరిస్తున్న ఆప్రజా ప్రతినిధులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

షేక్ ఇబ్రహీంకు ఎంఎల్ఎ అభినందనలు

ప్రజాశక్తి - మండపేట

టిడిపికి చెందిన షేక్ ఇబ్రహీం మండపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మెన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ఆయన్ని అభినందించారు. బుధవారం మండపేట టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మైనార్టీ నాయకులు సల్మాన్ హుస్సేన్ ఆధ్వర్యంలో షేక్ ఇబ్రహీం అక్కడికి చేరుకొని ఎంఎల్ఎ జోగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ, మాజీ ఛైర్మెన్లు షేక్‌ఇబ్రహీంను సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండి కరీం ఖాదారీ, ఎండి అతవూర్ రెహమాన్, అల్తాఫ్, మెకానిక్ కరీం, సలీం, జొన్నపల్లి సూర్యారావు, గడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా విశ్వనాథరాజు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న విశ్వనాథరాజు

కేశనకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద సెక్రటరీ తోటకూర సుబ్బరాజు ఆధ్వర్యంలో బుధవారం పిఐసి ఫణిపేర్రాజు అధ్యక్షతన గ్రామ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా గాది రాజు విశ్వనాథరాజు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక నాయకులు చిలువూరి సుబ్బరాజు, బీర సత్యకుమారి, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సమక్షంలో విశ్వనాథరాజు ప్రమాణస్వీకారం చేశారు. డైరెక్టర్లుగా సానబోయిన విజయ భాస్కరావు, మోకా సత్యనారాయణ ఎంపిక చేశారు.. కార్యక్రమంలో వనచర్ల వెంకటేశ్వరావు,ముదునూరి విజయ రామరాజు, సాగిరాజు సూరిబాబు రాజు, కడియం తమ్మయ్య,కలిదిండి అప్పల నరసింహ రాజు,కాకర్లపూడి రాజేష్, పాల్గొన్నారు.

పిఎసిఎస్‌లకు త్రిసభ్య కమిటీల నియామకం

ఆలమూరు: మండలంలోని ఎనిమిది గ్రామాల పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు(పిఎసిఎస్) త్రిసభ్య కమిటీలను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు 14న జిఒ విడుదలైందని ఆయా పిఎసిఎస్‌ల వివరాలను కూటమి ప్రభుత్వం వెలువరిస్తూ నియామిక ఉత్తర్వులు వేర్వేరుగా గ్యారేజ్ చేసినట్లు ఆయా పిఎసిఎస్‌ల సిఇ ఒలు బుధవారం తెలిపారు. ఈ త్రిసభ్య కమిటీలో ఒకరు చైర్‌పర్సన్‌గా, ఇద్దరు సభ్యులుగా ఉన్నారన్నారు. పలువురు కూటమి నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం



సొసైటీ అధ్యక్షుడు పెద్దను సత్కరిస్తున్న మంత్రి, ఎంఎల్ఎ

కూటమి ప్రభుత్వం వచ్చాక సహకార సంఘాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. భీమనపల్లి సహకార సొసైటీ అధ్యక్షునిగా భట్టుపాలెంకు చెందిన ఆకేటి పెద్ద భీమనపల్లి సహకార కార్యాలయంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి వీరాంజనేయ స్వామి, ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు లు ముఖ్య అతిథులుగా హాజరై సొసైటీ అధ్యక్షునిగా నియమితులైన పెద్దను దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు అధికారి జయ వెంకటలక్ష్మి,టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ,కూటమి నాయకులు డిసిసిబి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

THE COURT OF THE HON'BLE VII ADDL DISTRICT & SESSIONS JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, PEDDAPURAM
E.A.No.350/2024, E.P.No.17/2023 in M.V.O.P.No. 88/2013

Between :
1) **Medi Narsamma,** W/o. (late) Gopal, aged 41 yrs, Occ. Coolie, R/o. Bogaram Village, Ramannapet Mandal, Nalgonda District.
2) **Medi Balamma,** W/o. (late) Maraiah, Aged 69 Yrs, Occ. Nil, R/o. Bogaram Village, Ramannapet Mandal, Nalgonda District. ..Petitioners/D.HRS.
and
1) **Rayudu Suresh,** S/o. Narayana Rao, Age 31 years, Occupation: Car Driver, R/o. Patolla Village, Thallarevu Mandal, E.G.Dt.,
2) **Angiri Laxmi Siva Kumari,** W/o. Bala Krishna, Aged Major, R/o. A. Mallavaram, LL.Palem Post, Routhalapudi Mandal, E.G.Dt., ...Respondents/J.DRS

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్/J.Dr అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా అందుకొనుటలేదు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 30-07-2025వ** సంవత్సరం తేదీకి మీకు ఈ నోటీసు పేపరు ప్రకటన ద్వారా కోర్టువారు ఆర్డరు చేసియున్నారు. కావున సదరు తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K. LAKSHMI NARAYANA,
Advocate
Kakinada, Cell: 95505 46466

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పర్యావరణ పరిరక్షణ కు మొక్కలు నాటాలని చేస్తాయని హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అన్నారు. బుధవారం సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ప్రతీ ఇంటా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్‌ఒ నరహరశెట్టి సత్తిబాబు, వార్డ్ సభ్యులు చోడిశెట్టి పాండు రంగారావు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - రావులపాలెం

విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేత

విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉత్తమ ఫలితాలు సాధించాలని పూర్వ విద్యార్థి, ప్రోత్సాహకులు నడింపల్లి పుష్ప అన్నారు. బుధవారం పొడగట్లపల్లి జడ్‌పి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శేషుకుమార్ అధ్యక్షతన ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తణుకుకు చెందిన నడింపల్లి పుష్ప, ముదునూరి సతీష్ వర్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం పదవ తరగతిలో ప్రతిభ కనబర్చి పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించి మండలంలో మూడవ స్థానంలో నిలిచిన అత్తిలి పూజితకు రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతిని వారు అందచేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉద్యోగ సమస్యల పరిష్కారానికి ఉద్యోగులంతా సంఘటితంగా కావాలని ఎపిజిఇఎ జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు మద్దాల బాపూజీ పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణం లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు బుధవారం అడహక్ కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ కామ్రేడ్ వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి బాపూజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని తాలూకా యూనిట్స్ కమిటీలను నెలాఖరు లోపు పూర్తి చేసి, ఆగస్టు మొదటి వారంలో వేలాది మంది ఉద్యోగులలో జిల్లా కౌన్సిల్ సభను నిర్వహిస్తామన్నారు.ఈ సభను విజయవంతం చేయడంలో ఉద్యోగులంతా సహకరించాలన్నారు.

అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు స్థలం కేటాయించి ఆయన విగ్రహ ఏర్పాటుపై రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. భీమనపల్లిలో బుధవారం ఆర్యవైశ్య సమావేశాన్ని నిర్వహించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అమరావతిలో 6.8 ఎకరాల భూమి కేటాయించి అందులో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆయన స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వరదా శ్రీరామచంద్రమూర్తి, కంకటాల సురేష్, మునుకోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - రావులపాలెం

ఇటీవల అనారోగ్యానికి గురై రాజమహేంద్రవరం ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొత్తపేట నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కోనాల అంబేద్కర్‌ను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట ఆలమూరు మండలం టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, చీకరమిల్లి లోవరాజు, ఆత్రేయపురం మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పాలంగి రవిచంద్ర, సాకా బాలస్వామి, పొనుగుపాటి విద్యాసాగర్ ఉన్నారు.

కూళ్ల వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ శివ ప్రసాద్ మృతి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

శివప్రసాద్(ఫైల్)

కూళ్ళ వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మేకా శివప్రసాద్ (50) బుధవారం మృతి చెందారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన గాయపడి రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఆయన మృతి చెందారు. తాతపూడి గ్రామానికి చెందిన ఆయన తాతపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా, కూళ్ల డిసి చైర్మన్‌గా పదవిలో కొనసాగు తున్నారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు, ఉన్నారు. ఆయన మతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, నడిపల్లి గ్రామ కాపరస్తురాలు యాడుపుగంటి మనోహరం, భర్త: (లేటు) ప్రకాశరావు అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు నిడదవోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నడిపల్లి గ్రామానికి చెందిన భూమి **దస్తావేజు నెంబర్ - 1142/1988, 2996/1980** గల డాక్యుమెంట్లు తీసుకొని జులై 13వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం పెరవలి బ్యాంక్ నుండి తీసుకుని వస్తుండగా దారి మార్గమధ్యలో పడిపోయినవి దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
యాడుపుగంటి మనోహరం
భర్త: (లేటు) ప్రకాశరావు, నడిపల్లి గ్రామం
పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా
ఫోన్ నెం - 9491718174

సర్టిఫికెట్ పడిపోయినది

ది. 10-07-2025న కడలి శివ గణేష్, తండ్రి: వెంకటేశ్వరరావు, ముమ్మిడివరం మండలం, ఠానేలంక పంచాయతికి చెందిన నేను 2016లో 10వ తరగతి పూర్తి చేసియున్నను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము మోటారు సైకిల్‌పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: కడలి శివ గణేష్,
తండ్రి: వెంకటేశ్వరరావు, డోర్ నెంబర్: 4-2,
రామాలయం వద్ద, ఠానేలంక, ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.70937 32177

PUBLICATION
In the Court of the Hon'ble Civil Judge (Junior Division) Amalapuram
O.S. No. 61 of 2020

Between:
Bank of Baroda, Amalapuram Branch, Rep. by its Chief Manager cum GPA ***...Plaintiff***
Vs
Kollati Bharath Kumar, S/o. Swamy, D.No. 8-182, Near Vinayaka Temple, Vetlapalem, Katrenikona Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., ***...2nd Defendant***

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **11-08-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram — Advocate, Amalapuram
Dt. 13-07-2025 — Cell: 9848344577

In the Court of the Principal District Judge, East Godavari at Rajamahendravaram
NOTICE INVITING TENDERS

Tenders are invited to award AMC for Cleaning of Washrooms using modern techniques across various Courts within the erstwhile East Godavari District requiring Manpower of 34 persons.

Hence, interested agencies having adequate experience in the relevant field are requested to submit sealed tenders to the undersigned. For further details visit the official web portal at https://eastgodavari.dcourts.gov.in/

Last Date for Submission of Tenders is 25-07-2025

Sd/- **SUNITHA GANDHAM**
PRINCIPAL DISTRICT JUDGE

Tenders should reach to
The Principal District Judge, East Godavari at Rajamahendravaram

పేరు మార్పు

నేను, షేక్ కరిమున్నీసా బేగం, W/o మొహమ్మద్ షంషుద్దీన్ గతంలో మొహమ్మద్ కరిమున్నీసా అని పిలిచేవారు, R/o. D.No.70-2-148, FCI కాలనీ, రామనయ్యపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533003, ఇప్పుడు నా పేరును మొహమ్మద్ కరిమున్నీసా నుండి షేక్ కరిమున్నీసా బేగం గా మార్చుకున్నాను. కాబట్టి నేను అన్ని ప్రయోజనాలను కోసం షేక్ కరిమున్నీసా బేగం అని పిలువబడతాను.

PUBLICATION
In the Court of the Hon'ble Civil Judge (Senior Division) Amalapuram
O.S. No. 65 of 2018

Between:
Nalla Srinivasa Rao ***...Plaintiff***
Vs
1. Baluvu Santha Kumari, W/o. Haribabu, Near Degree College, Amalapuram.
2. Appana Kusuma, W/o. late Satya Trinadha Rao, D.No. 11-5-245, Pathel Nagar, D.No. 1-242/5, Rayudupalem, Ramanayyapeta, Kakinada Rural. ***...Defendants 5 & 7***

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **06-08-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram — Advocate, Amalapuram
Dt. 13-07-2025 — Cell: 9848344577

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
C.I.P. No. 10/2025

Between:
పిటీషనర్లు:
1. కోళ్ళ రామమోహనరావు
2. అడబాల శ్రీనివాసరావు

రెస్పాండెంట్లు:
1. ఆకుల రాజలింగేశ్వరరావు, S/o. ధర్మారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 2-95, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.
2. ఆకుల వెంకటలక్ష్మి, W/o. రాజలింగేశ్వరరావు, హిందువు, గృహిణి, వయస్సు 55 సం॥లు, డో.నెం. 1-94, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.

యిందలి పిటీషనర్లు అయిన 1. కోళ్ళ రామమోహనరావు, 2. అడబాల శ్రీనివాసరావు వారి బాకీదారు అయిన 1వ రెస్పాండెంట్ ఆకుల రాజలింగేశ్వరరావు, 2వ రెస్పాండెంట్ అయిన ఆకుల వెంకటలక్ష్మితో లాలూచీగా బాకీదారు తాలూకు ఉప్పలగుప్తం మండలం గోపవరం పంచాయతీ చెందిన రి.స. నెం. 35 రు, జిరాయితీ మెరక య. 1-28 సెంట్లులో తూర్పు వైపు య. 0.78 సెంట్లు భూమిని 2వ రెస్పాండెంట్ పేర క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమలు జరుగనేరదు. అట్టి చర్య వల్ల 1, 2 రెస్పాండెంట్లు దివాలాకోరులుగా నిర్ధారణ చేయుచూ సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవరు గార్కి అప్పగించి నిజమైన బాకీదారులు అందరికీ అందుబాటులో వుంచమని కోరుచూ పై కోర్టులో పిటీషనరు దాఖలు చేయబడినందున ఇందుకు యింకను బాకీదార్లు వున్నను, యిందుకు ఆక్షేపణలు ఉన్నను **ది. 04-8-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి యీ ప్రకటన మూలముగా కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియజేయడమయినది.

డి.వి.వి.ఎస్.మూర్తి
పిటీషనర్లు తరపు అడ్వకేటు
అమలాపురం — అమలాపురం
ది.12-7-2025 — సెల్: 9848344577

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
C.I.P. No. 7/2025

Between:
పిటీషనర్లు:
1. పాలగుమ్మి అప్పారావు
2. ఆకుల శ్రీనివాసరావు
3. అరిగిల శ్రీనివాసరావు

రెస్పాండెంట్లు:
1. ఆకుల రాజలింగేశ్వరరావు, S/o. ధర్మారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 2-95, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.
2. ఆకుల వెంకటలక్ష్మి, W/o. రాజలింగేశ్వరరావు, హిందువు, గృహిణి, వయస్సు 55 సం॥లు, డో.నెం. 1-94, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.

యిందలి పిటీషనర్లు అయిన 1. పాలగుమ్మి అప్పారావు, 2. ఆకుల శ్రీనివాసరావు, 3. అరిగిల శ్రీనివాసరావు వారి బాకీదారు అయిన 1వ రెస్పాండెంట్ ఆకుల రాజలింగేశ్వరరావు, 2వ రెస్పాండెంట్ అయిన ఆకుల వెంకటలక్ష్మితో లాలూచీగా బాకీదారు తాలూకు ఉప్పలగుప్తం మండలం గోపవరం పంచాయతీ చెందిన రి.స. నెం. 35 రు, జిరాయితీ మెరక య. 1-28 సెంట్లులో తూర్పు వైపు య. 0.78 సెంట్లు భూమిని 2వ రెస్పాండెంట్ పేర క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమలు జరుగనేరదు. అట్టి చర్య వల్ల 1, 2 రెస్పాండెంట్లు దివాలాకోరులుగా నిర్ధారణ చేయుచూ సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవరు గార్కి అప్పగించి నిజమైన బాకీదారులు అందరికీ అందుబాటులో వుంచమని కోరుచూ పై కోర్టులో పిటీషనరు దాఖలు చేయబడినందున ఇందుకు యింకను బాకీదార్లు వున్నను, యిందుకు ఆక్షేపణలు ఉన్నను **ది. 20-8-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి యీ ప్రకటన మూలముగా కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియజేయడమయినది.

డి.వి.వి.ఎస్.మూర్తి
పిటీషనర్లు తరపు అడ్వకేటు
అమలాపురం — అమలాపురం
ది.12-7-2025 — సెల్: 9848344577